# మినీ కథ

# యాష్‌ట్రే

సూరంపూడి విశ్వం.

త్రాంగా ఆఫీసులో డి.సి గా పని చేస్తున్న భగవంతరావు భగవంతుడేం రాసి కోరికల్ని నలిని నలిపినట్టు నలిపి పారేసేందుకు.

అందుచేతనే ఆ శనివారం రాత్రి తన ప్రాణ స్నేహితుడు సుబ్బారావు బ్లూఫిలిం చూద్దాం రమ్మనగానే, సాధారణంగా అటువంటి పొడగిట్టని భగవంతరావు కొంత సేపు గోడమీద పిల్లిలాగ అటూ ఇటూ ఆలోచించి, చివరికి బ్లూఫిలిం వైపు దూకే సాడు.

స్నేహితులిద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తున్నా, వారి ఆర్థిక, సాంఘిక, రాజ కీయ పరిస్థితులు చాలా తేడావుంది. ధర్మార్థ,కామ, మోక్షాలంటూ ఏవున్నా! సుబ్బారావు పుడుతూనే బంగారుస్పూన్‌తో పుట్టాడు. సంఘంలో రాజకీయనాయకుడిగా పేరున్న తండ్రిద్వారా మంచి ఉద్యోగం సంపాదించుకున్నాడు. అతనికి ఉద్యోగం చేయడం హాబీ! అవివాహితుడు.

భగవంతరావుకి, సుబ్బారావుకి ఉన్న క్వాలిఫికేషన్లలో పోల్చిచూస్తే చివరిది ఒక్కటే సరిపోతుంది. కారణం బడిపంతులుగా రిటైరైన తండ్రి, రోగిష్టి తల్లి, చిట్టి తమ్ముడు, చిన్నారి చెల్లెళ్ళు పోషించవలసిన బాధ్యత తనమీద వుండటంతో, అయిన సంబంధం తాలూకు అమ్మాయి రెడీగానే వున్నా, పెళ్ళికి బ్రేకాయిపెట్టి, ఆ బాధ్యతను కొంతదూరం నెట్టేసాడు.

* * *

బ్లూఫిలిం చూసొచ్చి, రూంలో మంచం మీద పడుకుని ఆలోచిస్తోన్న భగవంతరావు ఆలోచనలు ఒక్క బ్లూకలర్‌లోనే కాదు; రెడ్, గ్రీన్, ఎల్లో, ఇలాగ అనేక రంగుల్లో రంగులు తిరుగుతున్నాయి.

ఆ సినిమాలో నలుగురైదుగురు ఆడ మగ తేడాలేకుండా- గుంపుగా వున్న పాములు మెలివేసుకున్నట్టు మెలివేసుకోవడం లాంటి విషయాలు గుర్తొచ్చిన భగవంతరావుకి నరాల్లో రక్తం, నయాగరా జలపాతాలంత ఎత్తునుంచి సలసల మరుగుతున్న లావాలాగ ప్రవహిస్తోన్నట్లనిపించింది. పదేపదే ఆ సన్నివేశాల్ని గుర్తు తెచ్చుకుంటూ, సిగరెట్ మీద సిగరెట్ కాలుస్తూ, వాటిని యాష్‌ట్రేలో కుక్కుతూ గంటల తరబడి ఆలోచనల ఊబిలో కూరుకుపోయాడు. ఆ శనివారం అంతా అలో పనులతోనే తెల్లారింది.

* * *

మర్నాడు ఆదివారం ఉదయం పది గంటలకు ఒక నిర్ణయానికి వచ్చాడు భగవంతరావు. రూం తాళంవేసి సుబ్బారావు రూంకి వెళ్ళాడు. ఆ సమయానికి సుబ్బారావు రూంలో ఒంటరిగా కూర్చుని, బేగ్ పైపర్ విస్కీని తాగుతున్నాడు సుతారంగా. చుట్టుపక్కల ప్రపంచాన్నే మరిచిపోయి, ఏకాగ్రతలో సమాధిలోవున్న ఋషిలా కన్పించాడు భగవంతరావుకి.

భగవంతరావు రాకని గమనించి చిర్నవ్వుతో సాదరంగా లోపలికి ఆహ్వానించాడు సుబ్బారావు

చల్లకొచ్చి ముంతని దాచడం ఇష్టం లేని భగవంతరావు విషయం వివరంగా చెప్పి, ఎలాగయినా అందమైన అమ్మాయిని పొందుకోసం ఏర్పాటు చేయమని అర్థించాడు. సుబ్బారావుకి ఇటువంటి విషయాలు కొట్టినపిండి.

గ్లాసులోవున్నది పూర్తిగా తాగి, భగవంతరావు కూర్చున్న కుర్చీవైపు తిరిగి అన్నాడు సుబ్బారావు గదిలో సీలింగ్ పేనువైపు చూస్తూ, గాలిలో మాట్లాడుతున్న వాడిలాగ!

బ్రదర్! నువ్వు ప్రవరాఖ్యుడి వంటి వాడివి. అంచేతనే నీకు ఇటువంటివి చెప్పను. కానీ నువ్వు కోరిన కోరిక తీరుస్తాను. కారణం! గంట క్రితం నాకు కబురు వచ్చింది. మిస్ గీతాదేవి బొంబాయి నుండి వచ్చింది. రాత్రి నాగదికి వస్తుందిట! నిజంగా నువ్వు అదృష్ట వంతుడివి. నక్కని తొక్కి వచ్చావ్! కాని కాస్తంత కాస్ట్లీ ఫిగర్! అంటూ గీతాదేవి [illegible] చేశాడు సుబ్బారావు.

"ఫరవాలేదు! [illegible] తీసి... సుబ్బారావులు వంటి వాడిని మాత్రం భరించలేను..." అంటూ ఏదో అనబోయిన భగవంతరావు మాటలకు అడ్డు తగిలాడు సుబ్బారావు.

"చూడు బ్రదర్! నా విషయం నీకు తెలుసు! నా ఆరోగ్యం ఎంత మంచిదో నీకు తెలుసు. కారణం నాకోసం వచ్చే



# మినీ కథ

వాళ్ళు వచ్చి వ్యభిచారులు కాదు. తెల్సిందా?" నువ్వు ధైర్యంగా వుండు. ఈరోజు రాత్రి సరిగ్గా ఎనిమిది గంటలకు ఇక్కడికి రా. ఈలోపుగా ఆ గీతాదేవి వస్తుంది. నీకు పరిచయం చేసి, సెకండ్ షో పిక్చర్‌కి వెళ్తాను అన్నాడు.

భగవంతరావు లేచాడు. అతికష్టంమీద హోటల్లో నాలుగు మెతుకులు కతికి రూంకి వచ్చాడు. ఎంత ఆతృత పడుతున్నాడో? ఎంత తొందర పడుతున్నాడో? టైం అంత స్లోగా నడుస్తోంది. కుర్చీలో కూర్చుని అలాగే ఊహల్లో తేలిపోతున్న భగవంతరావుకి, తెలుగు సినిమాల్లోని ఛాదస్తపు శోభనం సీన్లు, తను చదివిన సెక్స్ పుస్తకాల్లోని బూతు బొమ్మలు గుర్తుకు రాసాగాయి.

• • •

అతి కష్టమీద రాత్రి ఎనిమిది అయ్యేందుకు పదినిమిషాల సమయం వుంది. భగవంతరావు సుబ్బారావు రూం తలుపు తట్టాడు. సుబ్బారావు తలుపుతీసి, లోపల కూర్చుని వున్న గీతాదేవికి పరిచయం చేశాడు భగవంతరావుని. భగవంతరావు కొత్త కావడంచేత, ఈ తతంగం అంతా భయం భయంగా వుంది. అతని గుండె చప్పుడు అతనికే స్పష్టంగా వినిపిస్తోంది.

పరిచయం చేశాక, విష్ యూ ఆల్ ది బెస్ట్ అని. అప్పటికే డ్రెస్ చేసుకుని వుండటంచేత రూం బయటికి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

భగవంతరావులోని బిడియాన్ని కనిపెట్టిన గీతాదేవి, అతణ్ణి మాటల్లోకి దింపింది. నవ్వించింది. కవ్వించింది. చెక్కిన శిల్పంలా వున్న ఆమెకేసి కన్నార్పకుండా చూస్తూ, సిగరెట్ మీద సిగరెట్ కాలుస్తున్నాడు భగవంతరావు. అతని కంటికి ఆమె దివినుండి దిగిన దేవతలా కన్పిస్తోంది!

అప్పటిదాకా తనలో బుసలుకొడుతున్న కోరిక పడగ విప్పడంతో ఒక్కసారిగా గీతాదేవిని బలంగా అక్కున చేర్చుకున్నాడు భగవంతరావు.

అంతలో గీతాదేవి చాకచక్యంగా అతని పట్టునుండి విడిపించుకుని టేబుల్ మీదున్న వానిటీబేగ్‌ని అందుకుంది.

అదే క్షణంలో జేబులో దాచుకున్న నిరోధ్ ప్యాకెట్‌ని చేత్తో తడిమి తృప్తిగా ఊపిరి పీల్చుకోబోతున్న భగవంతరావు ఒక్కసారి ఊపిరి పీల్చుకోవడం మర్చిపోయాడు.

కారణం! గీతాదేవి తన బాగ్‌నుండి నిరోధ్ ప్యాకెట్ తీసి భగవంతరావుకి అందిస్తూ చెప్పడం మొదలు పెట్టింది.

"క్షమించండి. నేను మిమ్మల్ని కించపరచాలనే ఉద్దేశ్యంతో దీన్ని ఇవ్వడంలేదు. ఒక్క విషయం. మీరు ఈ గదిలోకివచ్చాక నాలుగు సిగరెట్లు కాల్చి యాష్‌ట్రేలో వేశారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే "మా జీవితాలుకూడా యాష్‌ట్రే లాంటివే!" దాన్ని ఉపయోగిస్తాం కానీ గుర్తుంచుకోము. కానీ కొనేటప్పుడు మాత్రం ఆ యాష్‌ట్రే అందంగానూ, నగిషీలతోనూ వున్నది కొంటాం! ఎంత నీచంగాచూసినా, దాన్నికూడా శుభ్రంచేయక తప్పదు. మేమూ అంతే! పదిమందికి ఉపయోగపడే మా ఆరోగ్యాలు కూడా బాగుండాలని కోరుకోవడంలో తప్పులేదు. అప్పుడే అవత) మనిషికి ఆనందాన్నివ్వగలం!" ఆమె అలా మాట్లాడుతున్నప్పుడు మనసులో ఎక్కడో రవంత బాధపడుతున్నట్లనిపించింది భగవంతరావుకి. "నిజమే! వాళ్ళ కష్టసుఖాలు, గత చరిత్ర, ఎందుకు ఈ రంగంలోకి దిగారో, ఎవరూ ఆలోచించరు"— పరిపరి విధాల పోయాయి భగవంతరావు ఆలోచనలు.

వెంటనే జేబులోంచి పర్స్‌తీసి, రెండు వంద కాగితాలు తీసి "మిస్ గీతాదేవిగారూ ఇవి వుంచండి!" కలవ్! మీకు నాకు మేలు చేశారు థాంక్స్! అంటూ నవ్వుతూ బయటికి వెళ్ళిపోయాడు భగవంతరావు.

ఆ చీకటిలో రోడ్డుమీద నడుస్తున్న భగవంతరావులో ఇందాకటి కొంటె కోరిక లేదు. కొండంత తృప్తి మాత్రం వుంది. క్షణికమైన బలహీనతను జయించగలిగానన్నదే ఆ తృప్తి.



## మీరేం చేస్తారు?

• ఫస్ట్.. అన్ని రైల్వే స్టేషన్లలోని ఎంక్వయిరీ కౌంటర్లని తీయించేస్తాను. టైంటేబుల్స్ రద్దుచేసి, బండ్ల రాకపోకల వివరాలు తెలిపే బోర్డుల్ని పీకం చేస్తాను. ఇక ఆదెబ్బతో జనాలకి ఏ రైలు ఎప్పుడొస్తుందో, అసలు ఎప్పుడు రావాలో ఎంత ఆలస్యంగా వచ్చిందో, అనే విషయాలేవీ తెలీవు కదా!

మరో బ్రహ్మాండమైన మార్పు... అన్ని రైలు ఇంజన్లను తీయించి ఎద్దుల్ని కట్టేయిస్తాను. దీనివల్ల ప్రమాదాలు జరగవుగా...!! అంతేకాదు అలా చేస్తే ప్రజలు స్టేషన్లోనే ఎక్కాలని కాకుండా తమకిష్టమైన చోటల్లా ఎక్కి సుఖప్రయాణంచేసి తమకు అవసరమైన చోట దిగచ్చు. —దంతులూరి వర్మ,
జె.యం. బక్షి అండ్ కంపెని,
హార్బర్ ఎప్రోచ్ రోడ్,
విశాఖపట్నం-530035

•• ముందు డ్రైవర్ల సందర్నీ ఊడబెరికేస్తాను! ప్రతి రైల్వేస్టేషన్లోను 'కీమెన్'ని నియమిస్తాను. రైళ్ళు డ్రైవర్లులేకుండా ఎలా వెళ్తాయి? అని సందేహిస్తున్నారా?! ప్రతి రైలు బండ్లోను చిన్న పిల్లలు ఆడుకునే ట్రైన్‌కుమల్లే 'కీ'లు పెట్టిస్తాగా. అంచేత ఏ స్టేషన్‌లోఉండే 'కీమ్యాన్' ట్రైన్‌కి వచ్చే స్టేషన్ వరకూ ఎంత 'కీ' ఇవ్వాలో అంత'కీ' ఇచ్చేట్లు తర్ఫీదు ఇప్పిస్తా. అలా'కీ'తో నడిపిస్తాను. ఎలా ఉంది మన ఐడియా? —కె. రాజు
సన్నాఫ్ కె.వి.ఎస్. రాజు
4-2-64/1, కొత్తూరివీధి.
హన్మకొండ-506001

• ప్రతి రైల్లోనూ ఎవరో ఒక మంత్రిగారు ప్రయాణించేట్లు (చే) చూస్తాను.
—వి. ధర్మారావు (అవపులదేవి)

• ఇరవై కిలోల లోపు బరువు గలవారికే టిక్కెట్లు ఇప్పిస్తాను- వయసుతో ప్రమేయం లేదు. 3 బోగీలకి 30 ఇంజన్లు పెట్టిస్తాను. రైళ్ళరాకపోకల టైమింగ్‌ని మార్చేస్తాను- ఉదయం వచ్చేవి సాయంత్రం, సాయంత్రం వచ్చేవి ఉదయం. అప్పై రైళ్ళు ఆలస్యంగా వస్తే పూచీ నాదే! —ఎం. శ్రీనివాస్ (జనగాం)

• ఇంజన్లని తీసేసి, పాసింజర్ రైళ్ళకి ఒక జత ఎద్దు, ఎక్స్‌ప్రెస్‌లకి రెండు జతల ఎడ్లని, సూపర్‌ఫాస్ట్‌లకి మూడు జతల ఎడ్లని కట్టించి లాగించే ఏర్పాటు చేస్తాను. ఇక వస్తే ఆలస్యం అవదు.
—జె. కృష్ణారావు (గుంటూరు)

స్రవంతి నెం: 13లో 'మీరేం చేస్తారు'లో ఇచ్చిన

రైళ్ళ రాకపోకల ఆలస్యాన్ని అరికట్టే చర్యలని మీరు సూచించాలంటే?

విషయానికి ఎన్నికైన సమాధానాలు. మొదటి ఇద్దరికీ ఒక్కొక్కరికి పది రూపాయలు పారితోషికం.